## వీరన్న సన్నిధిలో వరంగల్ పోలీస్ బాస్



2లో..



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

గురువారం 16, జనవరి 2025 పేజీలు 8

## వీరభద్ర నామస్మరణలతో మార్మోగిన

# కొత్తకొండ

భీమదేవరపల్లి,
జనవరి15 ప్రజా జ్యోతి..
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రాలల్లో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రుడి ఆలయం ఒకటి.ఏటా జనవరి మాసంలో భద్రకాళీసమేతా వీరభద్రుడి కళ్యాణంతో అధికారికంగా బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి.

శరభ..శరభ..
వీరన్న శరభ..
జాతరో.. జాతర..
వీరన్న సన్నిధిలో
ప్రత్యేక పూజలు
నిర్వహించిన మంత్రి
పొన్నం ప్రభాకర్,
ఎంఎల్‌ఏ నాగరాజు,
ఓడితల
ప్రణవ్





6లో..

## గ్రామసభలు జవాబు దారీతనంగా నిర్వహించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 15, ప్రజా జ్యోతి.**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేసేందుకుగాను నిర్వహించే గ్రామ సభలు జవాబు దారీతనంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి ఆఫీసర్స్...



2లో..

## అయ్యా నాకు న్యాయం చేయండి..

- అక్రమంగా నా పట్టా భూమిలో రోడ్డు వేశారు..
- పట్టించుకోని అధికారులు

**పర్వతగిరి, జనవరి 15 (ప్రజాజ్యోతి)**
తన స్వార్థం కోసం ఇతరులు బలి చేయాలని , తన భూమికి అధిక ధర పలకాలని ఉద్దేశంతో ..



8లో..

# వైభవంగా పీవీ వీరభద్ర రథోత్సవం





**భీమదేవరపల్లి జనవరి15ప్రజా జ్యోతి....**మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పి.వి.నరసింహారావు స్వస్థలం వంగర గ్రామంలో వీరభద్ర రథోత్సవం యాదవుల డోలు విన్యాసాలు,శివసత్తుల పూనకాలు,హరిజన డప్పులు,మహిళల కోలాటల మధ్య ఆద్యంతం వైభవంగా కొనసాగింది. కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బండ్లు తిరిగే రోజున వంగర గ్రామం నుండి పి.వి.కుటుంబీకులు ఈ రథోత్సవాన్ని వంద సంవత్సరాల కాలంగా నిర్వహిస్తున్నారు. ఈ రథం కొత్తకొండ చేరుకుని దేవాలయ పరిక్రమణ అనంతరం స్వామివారికి ఇష్టమైన బియ్యం,మంచి గుమ్మడి కాయలను దేవాలయానకి కానుకలుగా అందచేస్తారు. పి.వి.వంశస్థుల తరపున పి.వి.ప్రభాకర్ నెత్తిన గుమ్మడికాయ పెట్టుకొని సాంప్రదాయ రీతిలో రథానికి అందించారు.పి.వి.మనోహర్ ఇంటి వద్ద పి.వి.మదన్ మోహన్,పి.వి.మాధవరావు ఇంటి వద్ద ఆయన కుమారుడు శరత్ వీరభద్రునికి మొక్కులు చెల్లించారు.వంగర గ్రామంలో నిర్వహించిన రథోత్సవాన్ని పి.వి.తనయుడు పి.వి.ప్రభాకర్ రావు ప్రారంభించారు.అంతకుముందు ఆయనతోపాటు కుటుంబ సభ్యులు పి.వి.శరత్,పి.వి.మదన్ మోహన్ గడిమైసమ్మకు, గ్రామదేవతలకు టెంకాయలు సమర్పించి ఆశిస్సులు పొందారు. ఈ సందర్భంగా పి.వి.ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఈ రథోత్సవానికి అపూర్వ చరిత్ర వుందని తమ కుటుంబానికి కొత్తకొండ వీరభద్రుడు ఇలవేల్పని తమ తండ్రిని దత్తత తీసుకున్న రంగారావు నాయనమ్మ సంతాన ప్రాప్తి కొరకు గ్రామస్థుల యోగక్షేమాల కొరకు కొత్తకొండ వీరభద్రునికి సంక్రాంతి వేల పూర్తిగా కలపతో తయారు చేసిన రథాన్ని తయారు చేసి కొత్తకొండకు చేరుకునే విధంగా స్వామివారిని మొక్కుకోవడ జరిగిందని నాటి నుండి నేటివరకు ఈ రథోత్సవం క్రమంతప్పకుండా కొనసాగిస్తున్నామని అందుకే దీనికి వంద సంవత్సరాల చరిత్ర వుందని తెలిపారు.. సాంప్రదాయం కొనసాగించే రీతిలో క్రమం తప్పకుండా తన సౌజన్యంతో విజయవంతం చేస్తున్నానని అంతకు ముందు సోదరుడు స్వర్గీయ పి.వి.రాజేశ్వర్ ఈ కార్యక్రమంలో ప్రముఖపాత్ర వహించిన సంగతిని ప్రభాకర్ రావు గుర్తుచేసారు. కార్యక్రమ సమన్వయకర్త పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ వంగర గ్రామంలోని రథం గతంలో మూడంతస్తులుగా వుండేదని విద్యుత్ తీగల కారణంగా ఒకే అంతస్తుకు కుదించామని, దీనకి కావలసిన చక్రాలు కొల్ల మల్లారెడ్డి వంశీకులు, రథాన్ని లాగేందుకు కాడెద్దులను రైతులు సమకూర్చుతారని తెలిపారు...

వంగరలో జరిగే ఈ వేడుకలో క్రమంతప్పకుండా పాల్గొంటున్నట్లు వివరించారు.గ్రామస్థుల సహకారంతో ఈ వేడుక విజయవంతంగా జరిగినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పి.వి.మనుమడు రాఘవేంద్ర కాశ్యప్ జూమ్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రథోత్సవం వేడుకలో భాగస్వామ్యం అయిన కార్యకర్తలను పి.వి.ప్రభాకర్ రావు,పి.వి.శరత్ బాబు,మదన్ మోహన్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, శ్రీరమోజు మొండయ్య,ఒల్లాల రమేశ్,సతీష్ రెడ్డి, బుచ్చిరెడ్డి,మల్లారెడ్డి,నల్లగోని లక్ష్మీనారాయణ, వడ్ల వెంకటేశ్వర్లు,శ్రీరామోజు సీను, లక్ష్మీకాంతరావు,మారెం సతీష్,ప్రభు,సుమన్,ఎ.గోపాల్ రెడ్డి ప్రభతులు పాల్గొన్నారు.

## వీరన్న సన్నిధిలో వరంగల్ పోలీస్ బాస్

మొదటి పేజీ తరువాయి

**ఎడ్ల బండి పై స్వామివారిని దర్శించుకున్న సిపి**

**భీమదేవరపల్లి జనవరి 15 ప్రజాజ్యోతి....** సంక్రాంతి పర్వదినం సందర్భంగా, వరంగల్ పోలీస్ కమిషనర్ కుటుంబ సమేతంగా అంబర్ కిషోర్ ఝా కొత్తకొండ వీరభద్ర స్వామి వారినీ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎడ్లబండి తో స్వామి వారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, కోడెమొక్కులను చెల్లించారు. జాతర కు వచ్చిన భక్తులతో మాట్లడి, కొత్తకొండ జాతర- పోలీస్ కంట్రోల్ రూం, జాతర స్థలాన్ని, క్యూలైన్ పరిశీలించారు.కొత్తకొండ జాతరలో భక్త జనులకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ఆదేశాల మేరకు పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతర సేవలు 24 గంటలు అందించడం జరుగుతుంది. జాతరలో తప్పిపోయిన చిన్నపిల్లలు, వృద్దులు జాతరలో ఎర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూం వద్దకు రాగానే వారి వివరాలు సేకరించి మైక్ ద్వారా సమాచారం ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించటం జరుగుతుంది. ఎల్కతుర్తి మండలము కేశవాపూర్ గ్రామానికి చెందిన



జక్కుల లక్ష్మి అనే వృద్ధురాలు తన కుటుంబ సభ్యులతో జాతరకు వచ్చి తప్పిపోగా పోలీసు కంట్రోల్ రూం ద్వారా ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించటం జరిగింది. ఈ జతరలో ఇప్పటి వరకు పోలీసు కంట్రోల్ రూం ద్వారా జాతరలో తప్పిపోయిన (8) మంది చైల్డ్ -5, వృద్ధులు - 3 )ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించటం జరిగింది.ఈ కార్యక్రమంలో, కాజీపేట ఏసిపి తిరుమల్, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, మడికొండ సీఐ పి. కిషన్ , ధర్మసాగర్ సిఐ ప్రవీణ్, ఎస్సై సాయిబాబు, దివ్య ,నవీన్ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు ఉచిత గాలిపటాలు

**అలరిస్తున్న రంగురంగుల ముగ్గులు**

**సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట సంక్రాంతి**

**చిట్టి చేతులుతో ముగ్గులు ఎంత అందంగా ఉన్నాయో**

**డోర్నకల్ జనవరి 15 (ప్రజాజ్యోతి)...**

సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి అని కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి గంగాధర్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం తాళ్లూరి బాబు యువసేన ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు ముగ్గుల పోటీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ప్రతిబింజేలా గంగిరెద్దుల ముగ్గులు, హరిదాసుల కథలు, చెరుకు గడలు, పాలపొంగులు, గాలిపటాలతో కూడిన అందమైన ముగ్గులు వేశారు. ప్రథమ స్థానంలో ద్వితీయ స్థానంలో తృతీయ స్థానంలో ప్రతిభ చాటారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాళ్ళూరి గంగాధర్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవ పండుగ సంక్రాంతి పండుగ అని వివరించారు. చేతికందిన పంటలు ఇంటికి చేరిన వేళ ..సిరి సంపాదాలతో కళ కళలాడే పండుగే మకర సంక్రాంతి అన్నారు. పిల్లల గాలిపటాలు, మహిళల రంగువల్లులు, పశువుల పండగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోతాళ్ళూరి రామయ్య,తాళ్ళూరిహనుమ,నజీర్, సీనియర్ రిపోర్టర్ పిట్టల సర్వేశ్, యడమ కంటి రవి,అభి, మండల ఉపాధ్యక్షుడు సపావత్ శ్రీధర్,వీరభద్రం,నర్సింహారావు, లోకేందర్,తాళ్ళూరి జనార్దన్,తాళ్ళూరి శ్రీకాంత్, కుటుంబీకులు పాల్గొన్నారు



## కొత్తకొండ బ్రహ్మోత్సవాల్లో పలు శాఖల సేవలు అభినందనీయం

**భీమదేవరపల్లి జనవరి 15 ప్రజ జ్యోతి....:** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలలో పలు శాఖల సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు . కొత్తకొండ దేవస్థానం బ్రహ్మోత్సవాలలో ఎంపీడీవో వీరేశం, ఎంపీ ఓ నాగరాజ్ నేతృత్వంలో భీమదేవరపల్లి ,ఎలుకతుర్తి , వేలేర్ మండలాల గ్రామపంచాయతీ కార్యదర్శులు ,గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, కాజీపేట ఏసీపి తిరుమల్,ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ముల్కనూర్ ఎస్సై సాయిబాబు,వంగర ఎస్ఐ దివ్య,నేతృత్వంలో పోలీసు సిబ్బంది జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. కొత్తకొండ సబ్ స్టేషన్ విద్యుత్ శాఖ ఏఈ శిరీష్ కుమార్, సబ్ ఇంజనీర్ రఘు మోహన్ ,లైన్ ఇన్స్పెక్టర్ సంపత్,లైన్మెన్ వెంకట్ రెడ్డి ,జేఎల్ఎంలు రామకృష్ణ, అరవింద్ ,రాజకుమార్, సాంబయ్య, తదితరులు విశేష సేవలు అందించి 24 గంటల విద్యుత్ సదుపాయం ఎలాంటి అంతరాయం లేకుండా చూశారు. వైద్యశాఖ డాక్టర్ మౌనిక నేతృత్వంలో హెచ్ ఈ ఓ రాజేశ్వర్ రెడ్డి, , ఏఎన్ఎం అనిత కుమారి, హెచ్ఎ రామాంజనేయులు, సత్యవేద, ఆశా కార్యకర్తలు స్వరూప ,గీత, వసంత, సరిత, సఖి కేంద్రం వన్ స్టాప్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ తదితరులు భక్తులకు సేవలు అందించారు.

### భక్తులకు వాటర్ బాటిల్స్ అందించిన 'రేవూరి' మిత్ర మండలి

**దామెర, జనవరి 15, ప్రజాజ్యోతి:**



దామెర మండలం ఊరుగొండ శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి జాతరకు వచ్చే భక్తులకు రేవూరి మిత్ర మండలి ఆధ్వర్యంలో తాగునీటి సౌకర్యం కల్పించారు. బుధవారం జాతరకు వచ్చే భక్తులకు వాటర్ బాటిల్స్ అందించి ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలు చేశారు. రేవూరి మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు కునాటి రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత తాగు నీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థం వాటర్ బాటిల్స్ అందించినట్టు తెలిపారు. సామాజిక సేవలో రేవూరి మిత్ర మండలి ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు.

## వెయ్యి గొంతులు-లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజవంతం చేద్దాం

**హసన్ పర్తి,జనవరి-15(ప్రజాజ్యోతి):**

ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహా ప్రదర్శనను విజవంతం చేయాలని మాదిగ జేఏసీ నాయకులు చాతల్ల వేణుగోపాల్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో మాదిగ కుల సంఘం అధ్యక్షులు సౌరం సాంబయ్య అధ్యక్షతన మాదిగ డప్పు కళాకారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చాతల్ల వేణుగోపాల్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి ల వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నాడని తెలిపారు. వెయ్యి గొంతులు లక్ష డప్పులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శనకు ప్రతి మాదిగ, మాదిగ ఉపకులాల బిడ్డలు ఇంటికో డప్పు సంకన ఏసుకొని ఈ మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు కొయ్యడ దేవరాజు, ఇల్లందుల కుమార్,కొయ్యడ సాంబయ్య, సౌరం సుధాకర్, సౌరం ప్రవీణ్, కొయ్యడ రవి, సౌరం బాబు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పూర్వ స్నేహితులు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 15 భూపాలపల్లి** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను ఆయనతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు పూర్వ విద్యార్థులు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి నెలలో నిర్వహించే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సంబంధించి ఎమ్మెల్యే తో చర్చించారు. ఫిబ్రవరి నెలలో తేదీ నిర్వహిస్తే ఖచ్చితంగా హాజరవుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వైజాగ్ ఎంపీటి తాళ్లపల్లి రాజన్న, గౌడ్, మారగాని సదానందం గౌడ్, మారగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.



## ఇలపై ఇంద్రధనుస్సులు విరిసినట్లు, నింగిలోని చుక్కలన్నీ నేలపై వాలినట్లు ముగ్గులు ఆకట్టుకున్నాయి

**డోర్నకల్ జనవరి 15 (ప్రజాజ్యోతి)....**
ఇలపై ఇంద్రధనుస్సులు విరిసినట్లు, నింగిలోని చుక్కలన్నీ నేలపై వాలినట్లు రంగురంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకన్న అన్నారు. డోర్నకల్ మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామంలో నిర్వహించిన 'సంక్రాంతి ముగ్గుల పోటీల'లకు అనూహ్య స్పందన లభించిందని వారు కొనియాడారు. భారీ సంఖ్యలో మహిళలు హాజరై ముగ్గులు చేశారు అని తెలిపారు. ముందుగా మైదానంలో 'భోగి' మంటలు వేసి, సంప్రదాయ పాటలతో భోగి వేడుకను ప్రారంభించారు. మైదానంలో ఏర్పాటు చేసిన హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దు ఆటగాళ్ల విన్యాసాలు అలరించాయి. ఈ సందర్భంగా శెట్టి వెంకన్న మాట్లాడుతూ ముగ్గులు వేయడం మన సంస్కృతిలో ఒక భాగమన్నారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా మహిళలకు సంప్రదాయ ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.నాడున్న సమాజంలో చెడు మార్గాలలోను





కాకుండా మహిళలకు అండగా ఉంటూ గ్రామానికి అభివృద్ధికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బవెంకటరెడ్డి మొదటి బహుమతి మింగు సరిత, రెండవ బహుమతి కోడి నాగమణి, తృతీయ బహుమతి జంగాల మాధవి లకు బహుమతి ధాతలైన రామసహాయం స్వాతి- భానుతేజారెడ్డి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు మాజీ సర్పంచ్ బొబ్బలక్ష్మి ముగ్గులపోటీలలో పాల్గొన్న మహిళలందరికి చీరలపంపిణీ చెయడంతో హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో,మోడ్ రామూర్తి నాగినేని రామకృష్ణ సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ విష్ణువర్ధన్, సీపీఎం డోర్నకల్ మండలకార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్, సిపిఎం పార్టీ గ్రామకార్యదర్శి గుండు రవి, కోర్నిశ్రీను, దోమలశ్రీను, ఆర్ మారుకొండయ్యా, ఎస్ గురవయ్య, షేక్ జాహిరఖాన్, మహిళా సంఘం నాయకురాలు శెట్టిజయమ్మ, కాసం వెంకన్న, తుమ్మ వెంకటరెడ్డి, గోవర్ధన్ , గుండు ఉపేందర్, శెట్టి నవనీతరావు, గుండు సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలు జవాబు దారీతనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేసేందుకుగాను నిర్వహించే గ్రామ సభలు జవాబు దారీతనంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి ఆఫీసర్స్ ( పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్ తో నిర్వహించిన అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం, గ్రామస్థాయి బృందాలు మరియు క్లస్టర్ స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 25 వరకు నిర్వహించే గ్రామసభలు ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై నిర్దేశించిన భూములను, మైనింగ్ భూములను వివరాలు ఖచ్చితంగా సేకరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల వివరాలు సూచించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సేకరించిన వివరాలను గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై వివరాలు ఉంచి అభ్యంతరాలను స్వీకరించాలని, సేకరించిన వివరాలను మండల స్థాయి అధికారులకు తెలియజేయాలన్నారు. లేఅవుట్ మినహా, పడావున్న భూములను కూడా రైతు భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆదాయ వివరాలను సేకరించి అర్హులైన రేషన్ కార్డుల జాబితాలు లబ్ధిదారులు మధ్య



దళారులను ఆశ్రయించకుండా సరియైన రీతిలో అర్హులైన వారి జాబితాలు గ్రామ సభలో ప్రజలకు నివేదించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలకు ముందే ఒకరోజు ప్రజలను వచ్చి అభ్యంతరాలను సేకరించి, ఉన్నతాధికారుల సలహా మేరకు తుది జాబితాను తయారుచేసి గ్రామ సభలలో జాబితాను ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామసభలలో స్థానిక లబ్ధిదారులతోపాటు గ్రామస్థాయి ఇందిరమ్మ కమిటీలను కూడా ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు.పెండింగ్ సర్వేలు ఉన్న యెడల రేపటి లోగా పూర్తి చేయాలని సేకరించిన డేటాను పూర్తిస్థాయిలో భద్రంగా ఉంచి కంప్యూటర్ రీజన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయి కమిటీలు, సబ్ కమిటీలు వారికి నిర్దేశించిన విధంగా పూర్తిస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె.నారాయణ, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏవో శ్రీనివాస్, ఎం పి ఓ విమల , గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ అధికారులు ఏఈఓ లు, ఏఈవోలు, ఆర్ ఐ లు,తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజన నాయకులు చెప్యాల ప్రభాకర్ కు అంతిమ కన్నీటి వీడ్కోలు

**హాజరైన మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య**



**భీమదేవరపల్లి జనవరి 15 ప్రజాజ్యోతి....** దళిత బహుజన నాయకులు చెప్యాల ప్రభాకర్కు ధర్మారం ఇతర గ్రామాల ప్రజలు, స్నేహితులు, బంధువులు గ్రామస్తులు శోక తప్త హృదయాలతో త్రీవ సంతాపం తెలియజేస్తు కన్నీటి వీడ్కోలు పలికారు. ప్రభాకర్ అంతిమయాత్రలో స్టేషన్ ఘన్పూర్ మాజీ శాసనసభ్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య హాజరై అంతిమ యాత్ర లో పాల్గొన్నారు. బహుజన జెండాను చేత పట్టుకొని పల్లె పల్లెనా బహుజన వాదాన్ని ప్రచారం చేస్తూ, బహుజన సమాజ్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులుగా పార్టీ నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసిన బహుజన నేత బీఎస్పీ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి మన ప్రాంతంలో బీఎస్పీ పార్టీ అంటేనే చెప్యాల ప్రభాకర్ ప్రజలలో చేయగని ముద్ర వేసుకున్న బహుజన జనహృదయనేత. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రజలను జాగృతం చేస్తూ అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ నేత.దళిత బహుజన బాదంతో ప్రజల్ని చైతన్యం చేయడం కోసం, వారి జీవితాన్ని ధారబోసిన బహుజన ముద్దుబిడ్డ మన ప్రభాకర్ కుటుంబానికి బంధుమిత్రులందరికీ ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు.

## అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడండి

**ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు.**

**పరకాల, జనవరి 15, ప్రజా జ్యోతి.**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 జనవరి 2025 నుండి ప్రారంభం చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డుల జారీ మరియు ఇందిరమ్మ ఇండ్ల గురించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించడం కొరకు బుధవారం నుండి మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన ఆహార భద్రత కార్డుల జారీ మరియు రైతు భరోసా గురించి తహసీల్దారు ఏ.వెంకట బాస్కర్, మండల వ్యవసాయ శాఖ అధికారి యస్ శ్రీనివాస్ లు వివరించారు. రైతు ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఏపిఓ ఇందిర లు వివరించారు. అలాగే పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డ్ లలో చేపట్టే వెరిఫికేషన్ గురించి మున్సిపల్ కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఏ.ఈ.ఓ లు ఆర్.ఐలు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, క్లస్టర్ ఆఫీసర్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరైనారు.





## గోపనపల్లి దూడ మల్లయ్య స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**పర్వతగిరి జనవరి 15 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ దూడ మల్లయ్య స్వామివారిని భోగి,సంక్రాంతి, కనుమ పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత కేఆర్ నాగరాజు దర్శించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు, డప్పు సప్పొళ్ళు, మంగళ వాయిద్యాలు, కళాకారులతో ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బెల్లం రాధిక - రాజు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి నాగార్జున, మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు కొత్త ఉత్సాహాన్నిస్తాయి

**అమ్మ నాన్న జ్ఞాపకార్థంగా వాలీబాల్ టోర్నమెంట్ : రమనబోయిన రాజు**

**వాలీబాల్ టోర్నమెంట్ మొదటి బహుమతి కైవసం చేసుకున్న చిలుకోడు గ్రామం**

**ప్రజాసేవ చేయటమే నా లక్ష్యం:రాజు**

**డోర్నకల్ జనవరి 15 (ప్రజాజ్యోతి)....** డోర్నకల్ మండలం చిలుకోడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో వాలీబాల్ టోర్నమెంట్ ను రామన బోయిన వెంకన్న ప్రమీల తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా కుమారుడు రమనబోయిన రాజు నిర్వహించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం,మనోధైర్యం కలుగుతుందని, దానివల్ల యువత సన్మార్గంలో నడిచే అవకాశం ఉందని,క్రీడల్లో మెరుగైన ప్రదర్శన చేసి భవిష్యత్తులో ఎదగాలని యువతకు పిలుపు నిచ్చారు. నేటియువత క్షణికావేశంతో ఆత్మ హత్యకు పాల్పడుతున్నారని కష్ట సుఖాలను ఎదురించి క్రీడలను యువత ఆదర్శంగా తీసుకోని జీవితంలో ముందుకు సాగాలని అన్నారు.క్షణికావేశంలో ప్రాణాలు తీసుకోవద్దని సూచించారు. తదనంతరం వాలీబాల్ ఫైనల్ మ్యాచ్లో చిలుకోడు %ఒ% ట్రంక్ తండా ఇరుజట్లు ఉత్కంఠపోరులో చిలుకోడు ఫైర్ యూత్ ఘనవిజయం సాధించిన మొదటి బహుమతి రమనబోయిన రాజు



7016 గ్రామ పెద్దలతో కలిసి మూమెంట్ అందించారు రెండవ బహుమతి అనంతుల ఉపేందర్ 3016,రూ ట్రంకు తండ వారికి అందించారు. వాలీబాల్ ఆర్గనైజర్స్ పందిరి ఉపేందర్,గంధసిరి శ్రీకాంత్, బదుగుల రాజేష్,బాలబోయిన వీరబాబులు వాలీబాల్ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ రాయలనరేష్, అనంతుల ఉపేందర్,యూత్ అధ్యక్షుడు బత్తుల రాజు,గాదె లక్ష్మయ్య, సమ్మెట శ్రీను,నక్క నాగన్న, బాలబోయిన వెంకన్న, రాగం లాజర్,మిర్యాల వీరన్న, అవనగంటి నాగేశ్వరావు, సమ్మెట జనార్ధన్, యరసంగి రమేష్, తురక రంజిత్,బాధరబోయిన నాగన్న, బాధరబోయిన, సిహెచ్ మురళి, వీరన్న,దాడిగల రవి,దేవరపల్లి పవన్, సీతారామరాజు, బుడిగల వీరన్న,కొలిపాక జనార్ధన్,పొన్నం సైదులు, మీరా పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించాలి

**- మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయితీ అధికారి కల్పన**

**పర్వతగిరి జనవరి 15 (ప్రజా జ్యోతి)**

పర్వతగిరి మండలకేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమావేశ మందిరంలో ప్రభుత్వము 26-01-2025 నుండి చేపట్టే 1) రైతు భరోసా 2)ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3)కొత్త రేషన్ కార్డుల జారీ 4) ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాల పై రెవిన్యూ అగ్రికల్చర్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతు భరోసా వ్యవసాయానికి యోగ్యమైన అటువంటి భూములకు సంవత్సరానికి 12000 రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో 20 రోజులు ఆపై పనిచేసి భూమి లేని నిరుపేద కూలి కుటుంబానికి సంవత్సరానికి 12000 రూపాయలు,రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి కుల గణన లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి రేషన్ కార్డు మంజూరి, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని నిరూపేదలైన మరియు ఇంటి నిర్మాణానికి స్థలం ఉండి ఇల్లు లేనివారు/ గుడిసెలు/ పెంకుటిల్లు/మట్టిగోడలు, ఏసి షీట్స్ మరియు అద్దె ఇళ్లలో ఉన్నవారు అర్హులు. కార్యక్రమాలు అన్ని 16-01-25 నుండి 20-01-25 వరకు గ్రామ గ్రామన ఫీల్డ్ సర్వే 21-01-25 నుండి 24-01-25 వరకు గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయితీ అధికారి కల్పన,ఎంపిడిఓ శంకర్ ,తహశీల్దార్ వెంకటస్వామి , ఎంపీ ఓ పాక శ్రీనివాస్ , ఏ ఎం ఓ ప్రశాంత్ ,గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు, ఇతర మండల అధికారులు,రెవెన్యూ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,పంచాయితీ కార్యదర్శులు, ఈసీ, టి ఏ, ఎఫ్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.



## సగర ఉప్పర సంఘం మండల కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా జూకంటి సురేష్**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 15 (ప్రజా జ్యోతి)**

మహాదేవపూర్ మండల సగర ఉప్పర సంఘం నూతన కమిటీని మంగళవారం రోజున జిల్లా సగర ఉప్పర హడాహక్ కమిటీ కన్వీనర్ కురిమిళ్ళ కుమారస్వామి మరియు జిల్లా మాజీ అధ్యక్షుడు ఎంజాల రమేష్, రాజన్న, శ్రీధర్, సుధాకర్ గార్ల ఆధ్వర్యంలో జూకంటి సురేష్ ను మండల సగర ఉప్పర సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించి అధ్యక్షునిగా ఎన్నుకున్న పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ నాకిచ్చిన అవకాశాన్ని అందరి సలహాలు సూచనలతో ముందుకు పోతానని సగర ఉప్పర సంఘం కృషికి ఎల్లవేళలా నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా పోలంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా జూకంటి రాజేందర్, కోశాధికారిగా జూకొంటి సందీప్ కుమార్, ఉపాధ్యక్షుడిగా కుదుపాక కృష్ణ, కాని గంటి కిరణ్, సంయుక్త కార్యదర్శిగా ఆయిలి సాంబమూర్తి, పోతుల రాకేష్, ప్రచార కార్యదర్శిగా మన్న రాజశేఖర్ నియమితులయ్యారు.



## టేకుమట్ల నూతన ఎస్సై గా సుధాకర్

**టేకుమట్ల జనవరి 15 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్ల పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐ గా దాసరి సుధాకర్.భూపాలపల్లి జిల్లా ఎస్ఐ ల బదిలీల్లో భాగంగా టేకుమట్ల ఎస్సైగా పనిచేస్తున్న గోగికారి ప్రసాద్ బదిలీపై వెళ్లగా భూపాలపల్లి లో ఎస్సైగా పనిచేస్తున్న దాసరి సుధాకర్ టేకుమట్ల పోలీస్ స్టేషన్ లో బుధవారం బాధ్యతలు చేపట్టారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు



**గణపురం ప్రజాజ్యోతి** జనవరి 15 గణపురం మండల కేంద్రానికి చెందిన పుట్ట సంపత్ గౌడ్ అనే గీతా కార్మికుడు మంగళవారం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం సంపత్ సంక్రాంతి పండగ రోజు సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలుకు ఉన్న గుయ్యి జారడంతో కింద పడగా చెయ్యి. కాలు. చాతి కి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చుట్టుపక్కల వారు 108 వాహనంలో భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రి తరలించారు. గాయపడ్డ గీతా కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి. మాజీ అధ్యక్షులు మార్క కుమార్ గౌడ్. మామిండ్ల వెంకటేశ్వర్లు. గౌడ్. ఆరెల్లి శంకర్ గౌడ్. మార్క కొమురయ్య గౌడ్. గౌడ సంఘం కమిటీ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఓసి త్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 15** మేజర్ న్యూస్ సూర్య: ఓసి త్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మాచర్ల కనకయ్య, గౌరవ అధ్యక్షులుగా ఎస్ రవి, ఉపాధ్యక్షులుగా శశి కుమార్ ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణ, కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా అశోక్, కార్యవర్గ సభ్యులుగా కుమార్ రెడ్డి శ్రీనివాస్ మల్లేష్ వేణు మహేందర్ రావు, సురేందర్, సలహాదారులుగా వంశీ హకీంపాష, రాజులు ఎన్నికయ్యారు.

## తెలంగాణ ప్రజాసేన నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజాసేన ములుగు జిల్లా నూతన కమిటిని మంగళవారం ఎన్నుకున్నారు.ములుగు జిల్లా అధ్యక్షుడిగా రొంటాల జనార్ధన్ ను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నూతన జిల్లాల కమిటీలు వేస్తామని పిలుపునిచ్చారు. ఎస్సీ,ఎస్టీ,బిసి మైనారిటీ కలిసి వస్తేనే బహుజన రాజ్యాధికారం సాధ్యం అవుతుందని అన్నారు. ప్రభుత్వం విద్యా,వైద్యం ఫ్రీగా అందించాలని కోరారు. అనంతరం ములుగు జిల్లా అధ్యక్షుడు రొంటాల జనార్ధన్ మాట్లాడుతూ.. తనను నమ్మి తనకు బాధ్యతలు అప్పగించినందుకు ప్రజాసేనను బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. కుల మత భేదం లేకుండా అందరూ కలిసి రావాలని అన్నారు.అదేవిధంగా తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



# గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించాలి

**మండల ప్రత్యేక అధికారి వసంత**



**పాలకుర్తి జనవరి 15 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అర్హులను గుర్తించాలని మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశం లో డి ఆర్ డి ఏ పి డి మండల ప్రత్యేక అధికారి వసంత పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ను 16 నుండి గ్రామాలలో రెవిన్యూ, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామం కు వెళ్లి పరిశీలన చేయాలని, గ్రామానికి వచ్చిన టీమ్ కు ప్రజలుసహకరించాలి ని కోరారు. సామాజిక భద్రతా పథకాలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే తహశీల్దార్ కార్యాలయం ఫిర్యాదులు చేయాలని తెలిపారు. సమావేశం లో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు, వ్యవసాయ అధికారులు పరుశరామ్, ఎంపీవో రవీందర్ అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడండి..

**ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు.**

**పరకాల, జనవరి 15, ప్రజా జ్యోతి.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 జనవరి 2025 నుండి ప్రారంభం చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డుల జారీ మరియు ఇందిరమ్మ ఇండ్ల గురించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించడం కొరకు బుధవారం నుండి మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.నూతన ఆహార భద్రత కార్డుల జారీ మరియు రైతు భరోసా గురించి తహసీల్దారు ఏ.వెంకట బాస్కర్, మండల వ్యవసాయ శాఖ అధికారి యస్ శ్రీనివాస్ లు వివరించారు._తు ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఏపిఓ ఇందిర లు వివరించారు. అలాగే పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డ్ లలో చేపట్టే వెరిఫికేషన్ గురించి మున్సిపల్ కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఏ.ఈ.ఓ లు ఆర్.ఐలు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, క్లస్టర్ ఆఫీసర్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరైనారు.

# ఆలేటి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి జనవరి 15 ( ప్రజా జ్యోతి )** మండలంలోని బొమ్మెర గ్రామంలో నియోజ కవర్గ శాసనసభ్యులు మామిడాల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి బుధవారం ఆలేటి ఎల్లమ్మ తల్లి దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి పట్ల భక్తి, విశ్వాసం, హిందు సాంప్రదాయాల రక్షణ భారతీయ సంస్కృతిలో ఎల్లమ్మ తల్లి వంటి దేవతలు ప్రజలకు ధైర్యం, శక్తి, భక్తి ప్రేరణను అందిస్తారని అన్నారు. జాతరలు మతపరమైన ఆధ్యాత్మికతను మాత్రమే కాకుండా, ప్రజల సంస్కృతిని, సంప్రదాయాలను రక్షించేందుకు మార్గం చూపుతాయని తెలిపారు. జాతరలు సమాజంలోని ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువస్తాయని, భక్తి మార్గంలో అందరు సమానంగా భాగస్వాము అవుతారని అన్నారు. జాతరలు ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి దోహదపడ తాయని, స్థానిక ప్రజల జీవితాల్లో ఒక ప్రత్యేకమైన సంతోషాన్ని ఇస్తాయని తెలిపారు.జాతర నిర్వహణలో కృషి చేసిన గ్రామ ప్రజలకు నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ లు , కాంగ్రెస్ సమితి అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, యూత్ నియోజకవర్గ అధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం, దేవాలయ నిర్వాహకులు శివరాత్రి కొమురయ్య, డాక్టరు వెంకటచారి, మండల మహిళ, యూత్ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆత్మీయ సన్మానమహోత్సవం

**టేకుమట్ల జనవరి 15 ప్రజాజ్యోతి న్యూస్**



మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దాసారపు సదానందం అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మోత్కూరి రాములు లైన్మెన్ గా గత 3 సంవత్సరాలుగా సేవలు అందించి ఇదే శాఖలో లైన్ ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొంది వెళుతున్నందుకు ప్రజలంతా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ %ఢ% వివిధ పార్టీల నాయకులు ఎంతో ఘనంగా సన్మానం చేశారు.అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దాసారపు సదానందం,మాజీ ఎంపిటిసి తిరుమల లచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ పుప్పాల రాజు మాట్లాడుతూ తను లైన్మెన్ గా పనిచేసిన మూడు సంవత్సరాల్లో విద్యుత్ శాఖలో నూతన ఒరవడివి సృష్టించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ నాణ్యమైన విద్యుత్తును అందించి రైతుల పంట పొలాలను కాపాడి ఎంతోసేవ చేశారని, ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ నోట్లో నాలుకల మెదిలి ఎన్నో కొత్తలైన్లు,స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు సాంక్షన్ చేపించిఎలాంటి అంతరాయం లేకుండా ఊరును కంటికి రెప్పలా కాపాడారు.ఈ ఊరు ప్రజలు తనని తన సేవలను ఎన్నటికీ మర్చిపోరని రాములు ను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో దొడ్ల కోటి,ఆడేపు సంపత్, గీద శ్రీధర్ రెడ్డి, సొరుపాక సదానందం, మద్దెల కుమార్, మానుపాటి సదయ్య, నల్లబెల్లి మొండయ్య, నాగుల నరేందర్, పిట్టల వీరయ్య, దాసారపు రమేష్, నల్లవెల్లి అన్నయ్య, వేమ నరసయ్య దాసారపు భాస్కర్, మదన మునీందర్,కొలాని రాజ్ కుమార్, కలికోట గౌడ సంఘం అధ్యక్షులు ఇల్లందుల తిరుపతి, ఓరుగంటి వెంకట్ రెడ్డి,దాసరి రాంబాబు,కుమారు, మారేడుకొండ మల్లయ్య నరాల ఓదెలు,తూర్పాటి శ్రీకృష్ణ ఏఎల్ఎం గవాస్కర్,నవీన్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో గౌరీ దేవి పూజ

**పరకాల, జనవరి 15, ప్రజా జ్యోతి.**



పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్లో ఆర్యవైశ్య మహిళాల ఆధ్వర్యంలో గౌరీ దేవి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య భగవానుడు దక్షిణాయనం నుండి ఉత్తరాయణ పుణ్యకాలం సంక్రాంతి పండగ జరుపుకుంటారని మహిళలు అందరు రవి సంక్రాంతి రోజునే సంక్రాంతి అంటారు అని, అందరు గౌరీ దేవిని పెట్టుకొని సామూహికంగా గాజుల బండి, పూల బండి, పండ్ల బండి, కూరగాయల బండ్లలో నోముకోవడం జరుగుతుంది అని తెలియచేశారు. ఆ అమ్మ వారిని అందరికి శుభం కలగాలని, భోగ భాగ్యములు కలిగి, దేశం, రాష్ట్రం శుభంగా ఉండి పడి పంటలు కలగాలని కోరుకుంటూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ%శీ%దెశిరీష, సాయి లత,స్వాతి, కీర్తి, శాంతి, స్వప్న, లిఖిత, రజిని, అర్చన, స్వప్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి ఆదిలక్ష్మి 9వ వర్ధంతి



**వరంగల్ సిటీ, జనవరి 15(ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రదీప్ రావు ల మాతృమూర్తి కీ.శే ఎర్రబెల్లి ఆదిలక్ష్మి 9వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు స్వగృహంలో కుటుంబ సభ్యులందరూ పాల్గొని ఆదిలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సోదరుల కుటుంబ సభ్యులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ మార్కెట్ చైర్మన్ తక్కళ్లపల్లి నారాయణరావు, బీజేపీ జిల్లా నాయకులు కర్నె రవీందర్, తాబేటి వెంకట్ గౌడ్ కందిమల్ల మహేష్, మంద శ్రీనివాస్, ఎండి పాషా, బోరిగం నాగరాజు, అర్జున్ గౌడ్, బక్కి రంజిత్, కర్నె వాసుదేవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనం ఎత్తుకొని
## అమ్మవారిని దర్శించుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి జనవరి 15 ( ప్రజా జ్యోతి )** మండలంలోని బొమ్మెర గ్రామ శివారులోని ఆలేటి ఎల్లమ్మ తల్లిని బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం ఎత్తుకొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఆలేటి ఎల్లవ్వ తల్లి నిర్వాహకులు స్వాగతం పలికిన అనంతరం దయాకర్ రావు మాట్లాడుతూ ఆలేటి ఎల్లవ్వ తల్లి దయతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తల్లిని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, దారా శంకరయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్రనామస్మరణలో మార్మోగిన కొత్తకొండ



మొదటి పేజీ తరువాయి

జాతర మహోత్సవానికి తెలంగాణ జిల్లాలలోపాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి నిబంధనలు పాటిస్తూ భక్తులు తరలివచ్చారు..సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకోని దేవాలయ ప్రాంగణంలో భక్తుల తో కొత్తకోండ వీరభద్రుడి నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భముగా దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాలయ ఈవో పి కిషన్ రావు చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా ,ఏర్పాట్లు చేశారు.
ఈ ఉత్సవంలో సూర్యడు ధనుస్సు రాశి నుండి మకరరాశిలో మారే ఈ సమయంలో స్వామి వారికి జరుగు ఈ బ్రహ్మోత్సవంలో వేద పండితుల ఆధ్వర్యంలో మకర సంక్రాంతి రోజున స్వామి వారి సర్వ అలంకార నిజదర్శనం జరుగును. సంక్రాంతి బండ్లు తిరుగుట కార్యక్రమంలో ఉదయం పాతకాల ఉత్తరాయణ పుణ్యకాలంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం , పంచామృత ,బిల్వార్చన, రుద్ర పారాయణ హారతి మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని బండ్లు తిరుగుట కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు 57 రథాలను అలంకరించుకొని దేవాలయం చుట్టూ తిరిగే అదేవిధంగా వేలేరు మండలంలోని భక్తులు మేకల బండితో మొక్కులు చెల్లించుకున్నారు.జాతర సందర్భముగా ఏర్పాటు చేసిన వివిధ రకాల దుకాణాలు ,రంగుల రాట్నలు,వివిధ ప్రదరనశాలలు చూపరులతో కిక్కిరిసి పోయాయి. గండాలు తీరాలని గండ దీపలు, కోరిన కోరికలు తీర్చమని, కోరమీసాలు, కుటుంబ చల్లగా చూడమని కోడెలు కడుతూ పిల్లాజెల్లా చల్లగా ఉండాలని సేవలు తీశారు. వీరశైవులు మహేష్ ఆధ్వర్యంలో ఖడ్గాలు వేస్తు,వాయిద్యాల నడుమ స్వామి వారికి విశేషంగా ప్రభలు వీరభద్ర పల్లెరం చేశారు. రుద్రాక్ష చెట్టు చూడటానికి భక్తులు పోటీపడ్డారు.ఈ సందర్భముగా భక్తులు శైవాగమం ప్రకారం నర్వంగాభిషేకాలు,కుంకుమార్చనలు, అష్టోత్తారములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు . మకర సంక్రాంతి పర్వదినమున పురస్కరించుకొని విశేషమైన ఉత్తరాన పుణ్యకాలంలో ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పంచామృత నవరసాభిషేకం బిల్వార్చన రుద్ర పారాయణ పూజలు నిర్వహించారు, సంక్రాంతి పర్వదినం రోజున తెలంగాణ రాష్ట్ర రవాణా , బీసీ



సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , శాసనసభ్యులు నాగరాజు,కాంగ్రెస్ నాయకులు వోడితెల ప్రణవ్ వరంగల్ పోలీస్ లతోపాటు దేవాలయ మాజీ చైర్మన్ లు పిడిశెట్టి కనకయ్య, ,వెంకట్ రెడ్డి, మాడిశెట్టి కుమారస్వామి ,ఎలుకతుర్తి సిఐ రమేష్ , సీఐ ప్రవీణ్ కుమార్ ధర్మసాగర్, ముల్కనూర్ ఎస్సై సాయి బాబు, వంగర ఎస్సై దివ్య, వేలేరు ఎస్సై, మట్టేవాడ నవీన్, కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, ఎలుకతుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి,కంకల సమ్మయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, పూదరి రవీందర్, గుర్రాల మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ ,కొత్తకొండ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధమల్ల వెంకటేష్, కొంగ%శీ%డ సమ్మయ్య, గుర్రాల భాస్కర్ రెడ్డి ,కంతుల నరేందర్, మోహన్, సిద్ధమల్ల రాజమౌళి, అశోక్, రాయిశెట్టి వణేష్, మా రెడ్డి తిరుపతి రెడ్డి, నాగరాజు, అశోక్ ముఖర్జీ, ఆదరి రవీందర్,కొలుగూరి రాజు, మండల యూత్ అధ్యక్షులు నారగోని నరేందర్ గౌడ్, చంటయ్యపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కంతుల నరేందర్, కోల సంపత్ ,తదితరులతోపాటు , దేవాలయ అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం



రాంబాబు,అర్చకులు తాటికొండ వీరభద్రయ్య ,, వినయ్ శర్మ ,శరత్ చంద్ర, శివకుమార్ శర్మ, శశాంక్ శర్మ,, గురు ప్రసాద్, శ్రవణ్ శర్మ, రవిశర్మ, తదితరులతో పాటు సిబ్బంది ,కొండూరు రవీందర్, సందీప్, శ్రీధర్, రాజేందర్, రాజమౌళి, రాజు తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు మండల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ములుగు జిల్లాలో ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

**– బిఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెన్ జీ కుమారి మాయావతి 69వ జన్మదిన వేడుకలు రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఆదేశాలమేరకు బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ ఆధ్వర్యంలో బెహెన్ జీ కుమారి మాయావతి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ..ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మాయావతి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన సందర్బంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు,భూమిలేని నిరుపేదలకు 7 లక్షల ఎకరాలు భూమిని పంచారని,ఉత్తరప్రదేశ్ లోని జిల్లాలకు మహనీయుల పేర్లు పెట్టడం జరిగిందని, మహనీయుల పేర్ల మీద యూనివర్సిటీలు నిర్మించిందని తెలిపారు. 2 లక్షల మంది రౌడీలను జైల్లో వేశారని,దేశంలో ఉండే 85 % శాతం బహుజనుల కోసం,మహనీయులు పూలే, అంబేద్కర్,కాన్షిరాం మార్గంలో నడిచి సమాజం కోసం తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయురాలు మాయవతి అని అన్నారు. భారతదేశ బహుజనులకు భారత రాజ్యాంగమే రక్షణ కవచం లాంటిదని,అట్లాంటి రాజ్యాంగాన్ని కాపాడటం కోసం నిరంతర పోరాటం చేసేది కేవలం బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు. తెలంగాణలో బహుజన రాజ్యాధికారం సాధించే దిశగా బహుజనులు కలిసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు కోగిల అజయ్ కుమార్, జిల్లా నాయకులు రవిరాజ్,కిరణ్, సాంబయ్య,కుమార్, ప్రశాంత్, మల్లేష్,రాకేష్, రమణాచారి, సమ్మయ్య గౌడ్,రాజు పాల్గొన్నారు.





# ఉర్సు ఉత్సవాలకు గిలాఫ్ పంపించిన మాజీ ఎమ్మెల్యే చల్లా .

**హన్మకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 15, ప్రజా జ్యోతి.**

ఈ నెల 16 ,17 తేదీలలో అన్నారం షరీఫ్ ఉర్సు ఉత్సవాలకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి స్వగృహం నుండి యాఖుబ్ షరీఫ్ దర్గా కు సమర్పించుటకు గిలాఫ్ చాదర్ జిల్లా మైనారిటీ నాయకుల ద్వారా పంపించడం జరిగింది.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి వారు మాట్లాడుతూ అన్నారం షరీఫ్ దర్గా మత సామరస్యానికి ప్రతీక ఆ దేవుడి ఆశీస్సులతో అందరు సోదరబావంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు నయీమోద్దీన్, దామెర మాజీ వైస్ ఎంపిపి జాకిర్ అలి,జిల్లా మైనారిటీ నాయకులు జలాలొద్దిన్, ఇస్మాయిల్ , సంగెం మాజీ కో అప్షన్ మన్సూర్ అలి,ఆత్మకూరు దామెర అధ్యక్షులు సంజీవరెడ్డి, గండు రాము, పెద్దాపురం సొసైటీ చైర్మన్ బొల్లు రాజు, కొగిలివాయి ఎంపిటిసి కిరణ్, మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో గౌరీ దేవి పూజ

**పరకాల, జనవరి 15, ప్రజా జ్యోతి** పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్లో ఆర్యవైశ్య మహిళాల ఆధ్వర్యంలో గౌరీ దేవి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సూర్య భగవానుడు దక్షిణాయనం నుండి ఉత్తరాయణ పుణ్యకాలం సంక్రాంతి పండగ జరుపుకుంటారని మహిళలు అందరు రవి సంక్రాంతి రోజునే సంక్రాంతి అంటారు అని, అందరు గౌరీ దేవిని పెట్టుకొని సామూహికంగా గాజుల బండి, పూల బండి, పండ్ల బండి, కూరగాయల బండ్లలో నోముకోవడం జరుగుతుంది అని తెలియచేశారు. ఆ అమ్మ వారిని అందరికి శుభం కలగాలని, భోగ భాగ్యములు కలిగి, దేశం, రాష్ట్రం శు భంగా ఉండి పడి పంటలు కలగాలని కోరుకుంటూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ%శీ%దెశిరీష, సాయి లత,స్వాతి, కీర్తి, శాంతి, స్వప్న, లిఖిత, రజిని, అర్చన, స్వప్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు సాంబరాజు తల్లి భౌతికగాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే.

**హసన్ పర్తి,జనవరి-15(ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువజనకాంగ్రెస్ నాయకులు బండి సాంబరాజు గారి తల్లిగారైన బండి లక్ష్మి మరణించిగా వారి భౌతిక గాయానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి, మండల ఉపాధ్యక్షులు మంద రాజు,బైరాన్ పల్లి గ్రామ అధ్యక్షులు కళ్లబోయిన కుమారస్వామి, ఉపాధ్యక్షులు జట్టి శంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జట్టి సూరయ్య, గోగుల ఇంద్రారెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగనబోయిన రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్ రేమిడి, నితిన్, మల్కలపెల్లి రవికుమార్, జట్టి సుప్రవీన్ తదితరులు పాల్గోన్నారు,



## ఎస్సీ వర్గీకరణతోనే ఉపకులాలకు న్యాయం

**– బిసి సామాజిక నాయకుడు ఆడెపు రవీందర్**

**వరంగల్ సిటీ, జనవరి 15(ప్రజాజ్యోతి):**



వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ రాణి రుద్రమదేవి విగ్రహం వద్ద 'లక్ష డప్పులు– వెయ్యిల గొంతుకల మాదిగ మహా కళా నేతల సాంస్కృతిక యాత్రను' విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం పోస్టర్ ఆవిష్కరణ ప్రముఖ కళాకారులు, గాయకులు గద్దం సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సామాజిక నాయకుడు రవీందర్ హాజరై అక్కడకు వచ్చిన కవులు, కళాకారులు, బహుజన వాదులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ పోరాటం హర్షించదగిందిగా తెలియజేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా వర్గీకరణ ధ్యేయంగా ఒకవైపు పోరాడుతూ గెలుస్తూనే, మరొకవైపు కుట్ర కేసుల్ని జైలునిర్బంధాల్ని ఎదుర్కొంటూ మంత్రుల రాజకీయంతో పాటు ముఖ్యమంత్రుల, ప్రధాన మంత్రిని సైతం మద్దతు కూడగట్టుకుని ఒక ప్రజాస్వామికమైన డిమాండ్ ను సాధించడం కోసం తనతో పాటు తన ఉప కులాలకు న్యాయం జరిగే విధంగా పోరాడుతున్న మందకృష్ణ మాదిగ పోరాట చరిత్రను అభినందించారు. అందులో భాగంగానే గత సంవత్సరం డిసెంబర్ 1న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏడుగురి మెజార్టీ జడ్జిల ఆర్గుమెంటుతో ప్రకటించిన ప్రజాస్వామిక వర్గీకరణ డిమాండ్ ను స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ గాయకులు లింగాల ఇమ్మానియేల్ మరియు సామాజిక జనం పాట కవి గాయకులు బొడ్డు కుమారస్వామి ఆలపించిన జాతి చైతన్య గీతాలు సమావేశాన్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా తొలి తరం నాయకులు గద్దల కుమారస్వామి, పోలేపాక యాదగిరి, ప్రసాద్, నమిండ్ల కుమారస్వామి, మైదం అశోకుడు, కళాకారులు లింగాల ఇమ్మానియేల్, ఆకులపల్లి రవీందర్, వరంగల్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ బొడ్డు కుమారస్వామి(బి కే), ఆడెపు నరేందర్, సాగర్, ప్రకాష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పల్లె, పట్టణాల్లో సంక్రాంతి వేళ పొలిటికల్ గేమ్స్

**యువతని ఆకట్టుకునే ఎత్తుగడ**

**పోటీల గురించి చుట్టూ పక్కల చెప్పుకునేలా ఉండాలని**

**యువతకు సూచిస్తుండడం గమనార్హం.**

**డోర్నకల్ జనవరి 15 (ప్రజాజ్యోతి)....** స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధారణ ఓటర్ల కంటే యువత కీలకం.. గెలుపు, ఓటములను నిర్దేశించేది కూడా వారే. అందుకోసమే యువతను ఆకట్టుకునేందుకు అనేక పాట్లు పడుతుంటారు. అందులోనూ త్వరలో జరగబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో బరిలో ఉండాలని భావించిన నేతలు అప్పుడే పొలిటికల్ గేమ్స్ స్టార్ చేశారు.. సంక్రాంతి సెలవుల్లో పల్లె, పట్టణాల్లో క్రీడా పోటీలు నిర్వహించి యువతను ఆకట్టుకునే ఎత్తుగడలు వేయడంతో జిల్లాలో ఎక్కడ చూసినా క్రీడా పోటీ సందడి కొనసాగుతుంది.. స్థానిక సంస్థల ఎన్నికలు ఇంకా ఖరారు కాకున్నా పట్టణ, పల్లెల్లో పొలిటికల్ వేటలో ఆట ఆడుకుంటున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు సర్కారు వెళ్లేందుకు సిద్ధం అవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్న ప్రచారం కూడా సాగుతోంది. దీంతో ఆశావహులు మళ్లీ గ్రామ, పట్టణాల్లో ప్రజల్లోకి వెళ్లేందుకు మార్గాలు అన్వేషిస్తున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ల పదవీ కాలం జూన్ లో ముగియగా సర్పంచుల పదవీకాలం ముగిసి ఏడాది కావస్తుంది. జనవరి 27న మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగుస్తుంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు వెనువెంటనే వచ్చే అవకాశం ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. వెంటనే ఎన్నికల షెడ్యూల్ వస్తే బరిలో నిలిచి గెలవాలంటే ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో భాగంగానే సంక్రాంతి పండుగ నేతలకు కలిసి వచ్చింది. వారం రోజులు సెలవులు రావడంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు కూడా గ్రామాల్లో వస్తున్నా విషయం తెలిసిన నేతలు పాలిటిక్స్ గేమ్స్ మొదలు పెట్టారు. ఆటాడుకుందాం రండి..! గ్రామ, పట్టణాల్లో ఎన్నికల ముందు వచ్చే పండుగకు భలే క్రేజ్ ఉంటుంది. ఎందుకంటే అంతా నేతలే చూసుకుంటారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత క్రికెట్ ఆడేందుకు ఒక బాల్ ఇప్పించమని అడిగితే మొహం చాటేసే నేతలు ఇప్పుడు ఏకంగా లక్షలు ఖర్చు చేసి మరీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. క్రికెట్ ప్రీమియర్




లీగ్, వాలీబాల్ టోర్నమెంట్, కబడ్డీ ఇలా గ్రామాల్లో ప్రాధాన్యత ఉన్న ఆటలు ఆడిస్తూ ప్రజలను ఆకట్టుకునే ఎత్తుగడ వేస్తున్నారు. సంక్రాంతి సెలవులు ప్రకటించిన వెంటనే బరిలో నిలుస్తామని భావించిన నేతలు యువతను టార్గెట్ చేస్తూ క్రీడా పోటీలు నిర్వహించేందుకు సిద్ధం అయ్యారు. కొన్ని రోజుల్లో పదవీ కాలం ముగుస్తున్న కౌన్సిలర్లు కూడా జిల్లా వ్యాప్తంగా ఆయా మున్సిపల్ పరిధిలో పోటీలు నిర్వహిస్తూ మళ్లీ నేను బరిలో ఉంటున్నాను అనే సంకేతాలు పంపిస్తున్నారు.

**నగదు బహుమతి, కప్ లో తగ్గేదే లే..!** సంక్రాంతి పండుగ పేరులో సాగుతున్న క్రీడా పోటీల్లో విజేతలకు అందించే నగదు బహుమతి, కప్ లో స్థాయిని పెంచే విధంగా ఇచ్చేలా నేతలు తగ్గడం లేదు. ఎన్నికల తర్వాత పండుగలు, ఇతర వేళల్లో ఏదైనా క్రీడా టోర్నమెంట్ నిర్వహించేందుకు యువత ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అడిగితే అబ్బో అంత డబ్బా అంటూ పారిపోయిన నేతలు ఎన్నికల వేళ సొంతంగా నిర్వహిస్తున్న రాజకీయ పోటీల్లో మాత్రం డబ్బు ఎంతైనా పర్వాలేదు.. పోటీల గురించి చుట్టూ పక్కల చెప్పుకునేలా ఉండాలని యువతకు సూచిస్తుండడం గమనార్హం. అంతే సంక్రాంతి పండుగ, అందులో ఎన్నిక వేళ కావడం తో యువత కూడా భారీ స్థాయిలో పోటీలు నిర్వహిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రతి సారి పండగల ముందు ఎన్నికలు వస్తే బాగుంటుందని భావిస్తున్నారు.

## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

**మరిపెడ,జనవరి15 (ప్రజాజ్యోతి)**

బహుజన్ సమాజ్ పార్టీ మరిపెడ మండల శాఖ ఆధ్వర్యంలో మరిపెడ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ బాసు నాయక్ అధ్యక్షతన డోర్నకల్ నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ కార్యాలయం లో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బహెన్ మాయావతి జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా బాసు నాయక్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ బహుజనుల కోసం రాజ్యాధికారం లో రావల్సిన అవసరం ఉంది అని తెలియ చేసారు.దానికోసం బూత్ కమిటీ లు , సెక్టార్ కమిటీ లు తయారు చేసుకొని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో సన్నద్ధం కావాలి అని కోరారు.అలాగే ఈ దేశం లో బహుజనుల స్థితి గతులు కేవలం రాజ్యాధికారం తో మాత్రమే మారుతాయిఅనిఅన్నారు, రాజ్యాధికారం లో వచ్చిన తరువాత మాత్రమే సాంస్కృతిక ప్రజా స్వామ్యం, సామాజిక ప్రజాస్వామ్యం,ఆర్థిక ప్రజా స్వామ్యం సాధించగలంఅనిఅన్నారు. రాజ్యాధికారం సాధించడం మన తుది లక్ష్యం అలాగే తరువాత సామాజిక పరివర్తన మన అంతిమ లక్ష్యం అని తెలియ చేసారు.పూలే అంబేద్కర్ సిద్ధాంతం తో కాన్షీరాం గారి పని విధానం లో బహెన్ కుమారి నాయకత్వాన్ని బల పరిచి ఈ రాష్ట్రం లో బహుజన రాజ్యాన్ని స్థాపించాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో మరిపెడ మండల ఆఫీసు సెక్రెటరీ నితిన్ నాయక్,మండల ఇ సి కమిటీ సభ్యులు రామారావు నాయక్, గుగులోత్ దేవేందర్ నాయక్,గుగులోత్ నాగరాజ్ నాయక్,అంగోత్ శ్రవణ్ నాయక్,గుగులోత్ వెంకటేష్ నాయక్, గుగులోత్ ప్రసాద్ నాయక్,గుగులోత్ రాందాస్ నాయక్ లు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ఆర్ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ,జనవరి 15 ,ప్రజాజ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో బురాన్ పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు దొమ్మటి మౌనిక ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి( 3) సంవత్సరాలు చిన్న పాప అనాధ అవటంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్, ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గొల్లపల్లి రమేష్, గుండాల రవీందర్, తాళ్లపెల్లి కుమార్, బాల యాదయ్య, కప్పల రాజ్, దొమ్మటి అంజయ్య స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కత్ర సరిత రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్సార్.అర్ ఫౌండేషన్ అది నేత శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, జనవరి 15,ప్రజా జ్యోతి.**



మండలంలోని కొండూరు గ్రామం మాజీ సర్పంచ్ కత్ర సరిత రవీందర్ రెడ్డి అత్త కత్ర అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి బుధవారం మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామం టిఆర్ఎస్ లీడర్ పాల్గొన్నారు.

## టేకుమట్ల ఎస్ఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పిటిసి

**టేకుమట్ల జనవరి 15 ప్రజాజ్యోతి న్యూస్**

టేకుమట్ల మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ సుధాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శు భాకాంక్షలు తెలియజేసిన టేకుమట్ల మాజీ జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి. వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి,కాంగ్రెస్ నాయకులు కూర వెంకట్రాజిరెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు, కాంగ్రెస్ నాయకులు తోటగట్టయ్య,బండి రవి,బిక్కినేని సంపత్ రావు, సంగి రవి,గంధం సారయ్య,ఏనుగు లచ్చిరెడ్డి,అడగని రామారావు, చింతలపల్లి స్వామి రావు,గునిగంటి మహేందర్, మారం రామ్ రెడ్డి,లద్దునూరి ఐలయ్య,జంగపల్లి సారయ్య, బిక్కినేని సర్వోత్తమ్ రావు, ఎలా బోయిన రాజేందర్, వంగ ప్రభాకర్, పొన్నమనేని ప్రవీణ్ రావు,సర్వోత్తమ్ రెడ్డి, బొండ్ల మహేష్,ఈర్ల సతీష్,పాల్గొన్నారు.



# అయ్యా నాకు న్యాయం చేయండి..

**– అక్రమంగా నా పట్టా భూమిలో రోడ్డు వేశారు..**
**– పట్టించుకోని అధికారులు**

**పర్వతగిరి, జనవరి 15 (ప్రజాజ్యోతి)**



తన స్వార్థం కోసం ఇతరులు బలి చేయాలని , తన భూమికి అధిక ధర పలకాలని ఉద్దేశంతో ఒక మాజీ సర్పంచ్ , కాంట్రాక్టర్ కలిసి నా భూమిలో అక్రమంగా రోడ్డు వేశారని లబో దిబోమంటున్న ఓ రైతు. అక్రమ రోడ్డు నిర్మాణం వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మూడెత్తుల తండా గ్రామానికి చెందిన చిన్న, సన్నకారు రైతు మూడు శ్రీనివాస్ తండ్రి బల్లు కు సంబంధించిన భూమి మండలం లోని తీగరాజు పల్లి గ్రామ శివారు సర్వే నెంబర్ 452 /%ఎ%1 లో ఒక ఎకరం 37 గుంటలు వ్యవసాయ భూమి కలదు అతను ఊర్లో లేని సమయం చూసి తన భూమి చుట్టూ



20 ఫీట్ల లోతున మట్టిని పూడిక తీసి తన పొలంలో కలుపుకునే విధంగా చేయడంతో పాటు పొలం చుట్టూ ఉండే గేట్టు రాళ్లను తీసేయడం జరిగిందని నా అనుమతి లేకుండానే తన భూమిలోను ఉత్తరం వైపు రోడ్డు పోయడంతో సహా నాపై దౌర్జన్యం చేస్తున్నాడని మూడు శ్రీనివాస్ ఆరోపిస్తున్నాడు. ఇలా నా అనుమతి లేకుండా నా పొలంలో రోడ్డు ఎందుకు వేస్తున్నారని కాంట్రాక్టర్ ను, సోమూల తండాకు చెందిన గుగులోతు మంగ్యను అడగగా మా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాం నువ్వు నన్నేంది అడిగేది నేను తలుచుకుంటే నేను ఏమైనా చేయగలుగుతా అని బెదిరింపులు గురిచేస్తూ, సూపర్వైజర్ లక్ష్మణ్ సహా తన అనుచరులతో కలిసి నన్ను కొట్టడం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. నా భూమి నుండి అక్రమ రోడ్డు నిర్మాణాన్ని నిలిపివేయాలని ఎస్పైకి, ఎమ్మార్వో కి, ఆర్ అండ్ బి ఏ ఈ కి, ఆర్డీవో కి దరఖాస్తులు సమర్పించినప్పటికీ నాకు వారు న్యాయం చేయడం కుండా కాలయాపన చేస్తున్నారని నా గోడును ఎవరికి చెప్పుకోవాలని కన్నీరు మున్నీరవుతున్నాడు. సోముల తండా మాజీ సర్పంచ్ గత రెండు మూడు సంవత్సరాల నుండి నన్ను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని నాకు నా కుటుంబానికి రక్షణ కల్పించాలని , నా పట్టా భూమిని నాకు ఇప్పించాలని సంగెం మండలం ఎమ్మార్వోకు, ఎస్పై కి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ రసీవ్డ్ కాపీ ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వం రోడ్డు వేస్తుంటే ఎందుకు అడ్డుపడుతున్నావని నన్ను అడుగుతున్నాడని, నా భూమిలో రోడ్డు వేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారని భూ అక్రమ దారులను అడగక నన్ను అడగడం ఏంటని, అధికారులే ఈ విధంగా చేయడం ఏంటని బాధితుడు ప్రశ్నిస్తున్నాడు. ఇప్పటికైనా నాకు న్యాయం చేయాలని ఉన్నత అధికారులను, కలెక్టర్ను కోరుతున్నానని తెలిపాడు.



## మృతుడి కుటుంబానికి కోటగిరి సతీష్ గౌడ్ పరామర్శ

**టేకుమట్ల జనవరి 15 ప్రజాజ్యోతి న్యూస్**

మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అరకొండ రాజయ్య,సోదరుడు ఆరకొండ మదనయ్య గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ మృతదేహం వద్ద నివాళు లర్పించి,మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాంబయ్య,గ్రామశాఖ అధ్యక్షుడు పంజాల రవి.యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆరకొండ క్రాంతి.మాజీ సర్పంచ్ ఆరకొండ రాజయ్య,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అభిమానంతో మిట్టపల్లి మిత్రమండలి ఏర్పాటు

**– మొగుళ్ళపల్లి మండల ఇంచార్జ్గా క్యాతరాజు రమేష్**

**మొగుళ్ళపల్లి జనవరి16 ప్రజాజ్యోతి:**



తనకు చిన్నప్పటి నుంచే పాటలపై మక్కువ ఎక్కువ కావట్టే పాటల రచయిత మిట్టపల్లి సురేందర్ రచించిన రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా పాటకు అభిమానిగా మారిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన క్యాతారాజు రమేష్ మిట్టపల్లి మిత్ర మండల కమిటీని ఏర్పాటు చేసి, మొగుళ్ళపల్లి మండల ఇంచార్జ్గా నియమితులయ్యారు. మండల కేంద్రానికి చెందిన క్యాతారాజు సారక్క-రాజయ్య దంపతులకు అక్టోబర్ 10 1992న రెండవ సంతానంగా జన్మించిన క్యాతారాజు రమేష్ మొగుళ్ళపల్లి జెడ్పిఎస్ఎస్ లో పదవ తరగతి వరకు విద్యనభ్యసించాడు. అనంతరం తల్లిదండ్రులకు చేదోడు..వాదోడుగా ఉంటూ..ప్రైవేట్ గా జాబ్ లో స్థిరపడ్డాడు. ఈ క్రమంలో ఆయనకు పాటలపై ఉన్న మమకారంతో..పాటల రచయిత మిట్టపల్లి సురేందర్ కు అభిమానిగా మారి..మండలంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు రమేష్ మిట్టపల్లి మిత్రమండలని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ఒక పాటల రజయిత..నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ పేరు మీద మిత్ర మండలి ఏర్పాటు చేసిన క్యాతారాజు రమేష్ ను యువకులు, ప్రజలు అభినందిస్తున్నారు.

# రాయపర్తి జెడ్పిఎస్ఎస్ లు మహిళలకు ముగ్గుల పోటీలు

**మహిళల్లో సృజనాత్మకతను పెంపొందించి, మనోధైర్యాన్ని కల్పించాలి.**
**పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి.**

**రాయపర్తి, జనవరి 15, ప్రజాజ్యోతి.**



రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల్లో, సంక్రాంతి పర్వదిన ఉత్సవాలలో భాగంగా..హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ముగ్గుల పోటీలలో పాల్గొని విజేతలకు బహుమతులు అందించి, మండల ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమా%శీ%ల్ల ఝాన్సీ–రాజేందర్ రెడ్డి. విజేతలకు బహుమతులు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గ దంపతుల చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు.. సమాజ సేవలో భాగస్వామ్యం హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.. పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, విజేతల ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది. ఇది కేవలం సాంస్కృతిక కార్యక్రమమే కాకుండా, మహిళల సామర్థ్యాలను వెలికితీసే ప్రయత్నంగా నిలిచింది.

## అర్హులకే సంక్షేమ పథకాలు

**రాయపర్తి జనవరి 15 ప్రజాజ్యోతి:** అర్హులకే సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఏ నాగమణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఈనెల 16 నుండి 20 వరకు ఫీల్డ్ లెవల్ లో వెరిఫికేషన్ జరుగుతుందని 21 నుండి 25 వరకు రెవెన్యూ గ్రామాల వారీగా సభలు నిర్వహించి గ్రామ సభలో లబ్ధిదారుల ఎంపిక వివరాలను తెలియపరచడం జరుగుతుందని అన్నారు.పథకాల ఎంపిక కోసం 8 టీమ్స్ ను ఏర్పాటు జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి కిషన్, తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీఓ కూచన ప్రకాష్, ఏవో వీరభద్రం, ఏఈలు శ్రీ ప్రియ,అనుష,వెటర్నరీ డా. శ్రుతి,డా.సుదారాణి, ఏపీవో కుమార్ గౌడ్, ఈసీ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శిలు , వ్యవసాయ విస్తరణ అధికారులు, ఫిల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**ఎస్ ఆర్ ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి.**

**రాయపర్తి, జనవరి 15 ,ప్రజాజ్యోతి.**

రాయపర్తి మండలం 'పెరికేడు గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి ఉత్సవాలు' వేడుకలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్. ఆర్ .ఆర్. ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. వేడుకలో పాల్గొన్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ని గ్రామస్తులు అందరు భారీ ఎత్తున స్వాగతం పలికి గుడి వద్దకు తీసుకెళ్లి ఘనంగా సన్మానం చేసిన గ్రామస్తులు ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ ఎస్ ఆర్. ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నల తార్శ్రీ రాజబాబు, మాజీ ఎంపీటీసీ బండి అనూష రాజబాబు, పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సమ్మయ్య, భాషబోయిన సుధాకర్, కోలా సంపత్, ఎల్లస్వామి, ఎండీ అంజాద్ పాషాలి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

